గోవిందరావుపేట : వినాయక పూజలో పాల్గొన్న భక్తులు

కాటారం : కుంకుమ పూజ చేస్తున్న మహిళలు

మల్హార్ : కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

కృష్ణకాలనీ : అన్నదానంలో వడ్డిస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ గంధ్ర హరీశ్‌రెడ్డి

ఘనంగా గణనాథుడికి పూజలు

- చివరి రోజు మండపాల వద్ద అన్నదానాలు
- పలు చోట్ల కుంకుమ పూజలు
- నేటితో ముగియనున్న ఉత్సవాలు

కృష్ణకాలనీ/గణపురం/కాటారం/ మల్హార్/గోవిందరావుపేట/వెంకటాపురం(నూగూరు), సెప్టెంబర్ 15: వినాయక నవరాత్రుల పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ఘనంగా పూజలు కొనసాగుతున్నాయి. తొమ్మిది రోజులపాటు భక్తుల చేత అనేక రకాల పూజలు అందుకున్న గణేశుని దర్శనం సోమవారంతో ముగియనుంది. దీంతో భక్తులు అధిక సంఖ్యలో గణనాథుడిని దర్శించుకుంటున్నారు. అలాగే, పలు చోట్ల కుంకుమ పూజలు, అన్నదానాలు నిర్వహించారు. భూపాలపల్లి 27వ వార్డు జవహర్ నగర్ కాలనీ, పైలట్ కాలనీ, 11వ వార్డు వేశాలపల్లిలో జరిగిన కుంకుమ పూజలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంధ్ర హరీశ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. 11వ వార్డు డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నిర్వహించిన పూజలో 11వ వార్డు కౌన్సిలర్ బానోత్ రజితా జిమ్ములాల్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, అన్నదానం ప్రారంభించారు. బీఆర్ఎస్ నాయకులు దుండ్ర కుమార్ యాదవ్, కవ్వంపల్లి శేఖర్, మల్లేశ్‌యాదవ్ పాల్గొన్నారు. అలాగే, గణపురం మండల కేంద్రంలోని ఐబీ రోడ్, అంగడి బజార్ వీధిలో, బస్టాండ్ సమీపంలో, లక్ష్మీరెడ్డి పల్లి గ్రామంలోని రామలింగేశ్వర అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో, సీతారాంపురంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్సై రేఖ అశోక్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మాజీ సర్పంచ్‌లు నారగాని దేవేందర్, ఓద్దుల విజయాఅశోక్‌రెడ్డి, గంధం ఓధాకర్, మాజీ ఎంపీటీసీలు మోటపోతుల శివశంకర్ గౌడ్, మంద అశోక్ రెడ్డి, శ్రీ సాయిరాం యూత్ అసోసియేషన్ సభ్యులు గుర్రం తిరుపతి, గుర్రం సురేశ్, బూర రాజ్ గోపాల్, ఆకుల భాస్కర్, గుర్రం శేషు, పాలకుర్తి వెంకటేశ్, గుర్రం నిఖిల్, పల్లె రాజేశ్, బూర శరత్, పాలకుర్తి విశాల్, గుర్రం రోహిత్, ఆనంద్, ఆరేల్లి అభిలాష్ పాల్గొన్నారు.కాటారంలో మండపాల వద్ద కుంకుమపూజలు, అన్నదానాలు, ఏకాహం కార్యక్రమాలు నిర్వహించారు. పూజారులు కృష్ణమోహన్‌శర్మ, నాగరాజుశర్మ, భానుశర్మ, గణేశ్‌శర్మ పాల్గొన్నారు. మల్హార్ మండలం తాడిచర్ల హనుమాన్ దేవాలయంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. అలాగే, వేంకటేశ్వర ఆలయంలోని వినాయకుడు శాకాంబర గణపతిగా భక్తులకు దర్శనమిచ్చారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో చివరి రోజు గణనాథుడికి భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. మండపాల వద్ద కమిటీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

వెంకటాపురం(నూగూరు) : వినాయకుడి ఎదుట 44రకాల ప్రసాదాలతో పూజలు చేస్తున్న భక్తులు

వెంకటాపురం(నూగూరు)లో శనివారం రాత్రి కాలనీ వాసులు 44 రకాల ప్రసాదాలను సమర్పించి, తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం సాయిబాబా భక్త మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు దనపనేని

కృష్ణకాలనీ : 11వ వార్డు వేషాలపల్లిలో కుంకుమ పూజ

కృష్ణకాలనీ : అన్నదానంలో కౌన్సిలర్ బానోత్ రజితాజిమ్ములాల్

గణపురం : అన్నదానంలో పాల్గొన్న ఎస్సై అశోక్

వెంకటాపురం(నూగూరు) : వినాయకుడికి సమర్పించిన 44రకాల ప్రసాదాలు

వెంకటేశ్వర్లు, మన్నెం సునిల్, బాలసాని అస్వపతి, చిట్టెం ఆదినారాయణ, కోలకోట సంతోష్, వేల్పూరి లక్ష్మీనారాయణ, జగర శాంతమూర్తి, శ్యామల, రాంబాబు హరినాథ్ పాల్గొన్నారు.

రామప్పలో పూజలు చేస్తున్న భక్తులు

రామప్ప, లక్నవరంలో సందే సందడి

లక్నవరంలో బోటు షికారు చేస్తున్న పర్యాటకులు

వెంకటాపూర్/గోవిందరావుపేట, సెప్టెంబర్ 15 : వెంకటాపూర్ మండలం పాలం పేట గ్రామంలోని రామప్ప దేవాలయం ఆదివారం విద్యార్థులు, పర్యాటకులతో సందడిగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు వచ్చి ఆలయాన్ని సందర్శించగా, అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ విశేషాలను టూరిజం గైడ్స్ వివరించారు. శిల్పాలను ఫొటోలు తీసుకుంటూ పర్యాటకులు ఉల్లాసంగా గడిపారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. అలాగే, లక్నవరం సరస్సు ప్రాంతంలో కూడా పర్యాటకుల సందడి నెలకొంది. ఆదివారం వివిధ ప్రాంతాల నుండి పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి లక్నవరం అందాలను తిలకించారు. వేలాడే వంతెనలపై నడుస్తూ, బోటుల్లో ప్రయాణిస్తూ ఉత్సాహంగా గడిపారు.

20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

మహా ముత్తారం, సెప్టెంబర్ 15 : మండలంలోని మీనాజీపేట గ్రామంలో మంకుర్తి సారయ్య ఇంట్లో అక్రమంగా నిల్వచేసిన 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని ఆదివారం రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. మొత్తం 44 బస్తాలను స్వాధీనం చేసుకుని, తహసీల్దార్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్‌కు రిపోర్టు పంపించినట్లు ఆర్ఐ బానోత్ భాస్కర్ నాయక్ తెలిపారు. బియ్యాన్ని స్థానిక డీలర్ బుర్రి స్వప్నకు అప్పగించి రసీదు తీసుకున్నామని వివరించారు.

'రెగ్యులర్ పశు వైద్యాధికారిని నియమించాలి'

మహాముత్తారం, సెప్టెంబర్ 15 : మండల పశు వైద్యాధికారి ఇన్‌చార్జి కాకుండా రెగ్యులర్ అధికారిని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన పశు వైద్యాధికారి వెంకటేశ్ బదిలీపై గత సంవత్సరం ఉట్నూర్‌కు వెళ్లారు. అప్పటి నుండి కాటారం పశు వైద్యాధికారి అభిషేక్ మహాముత్తారానికి కూడా ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. దీంతో మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం కావడంతో పశువులకు అనేక వ్యాధులు వస్తున్నాయని, ఉన్నతాధికారులు స్పందించి, మండలానికి రెగ్యులర్ పశు వైద్యాధికారిని నియమించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

తగ్గుతున్న గోదావరి వరద

కన్నాయిగూడెం, సెప్టెంబర్ 15 : మండలంలోని తుపాకులగూడెం సమ్మక్క బరాజ్ వద్ద గోదావరి వరద ప్రవాహం క్రమంగా తగ్గుతోంది. ఆదివారం ఎగువ నుంచి 3.67లక్షల క్యూసెక్కుల వరదనీరు వస్తున్నట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బరాజ్ మొత్తం 59 గేట్లను ఎత్తి, నీటిని దిగువకు వదులుతున్నారు. బరాజ్ పూర్తిస్థాయి నీటిమట్టం 83 మీటర్లు కాగా, ప్రస్తుతానికి గోదావరి 78.10 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తోంది.

ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలి

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 15 : ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి, పర్యావరణాన్ని కాపాడాలని భూపాలపల్లి ఎస్సై సుధాకర్ అన్నారు. ఆదివారం ఎస్సీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్సై హాజరై పిచ్చి మొక్కలను తొలగించి, పచ్చని మొక్కలను నాటారు. కార్యక్రమంలో భూపాలపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

మహదేవపూర్, సెప్టెంబర్ 15 : వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎస్టీ బాయ్స్ హాస్టల్‌ను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రైతు స్వరాజ్యవేదిక చేయూత

గణపురం,సెప్టెంబర్ 15 : మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన కౌలు రైతు బీనవేని సురేశ్ అప్పుల బాధతో రెండేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకోగా బాధిత కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతోంది. దీంతో ఆదివారం రైతు స్వరాజ్యవేదిక సంస్థ బాధ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఐ ఫర్ ఫార్మర్స్ సంస్థ కొండల్ రెడ్డి, ముక్క ఐలయ్య సమన్వయంతో వారి జీవనోపాధి కోసం రూ.40వేల విలువ చేసే పాడి గేదెను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో రైతుస్వరాజ్యవేదిక జిల్లా కన్వీనర్ కర్నాటకపు సమ్మయ్య, కోకన్వీనర్ చల్లగురగుల సంజీవ్, సభ్యులు యాస నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని ఒకరి ఆత్మహత్య

కాటారం, సెప్టెంబర్ 15 : ఏడాది క్రితం క్షణికావేశంలో భార్యను హత్య చేసిన వ్యక్తి మనస్తాపంతో ఆదివారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన కాటారం మండలకేంద్రంలో చోటు చేసుకుంది. భూపాలపల్లి మండలం వేశాలపల్లికి చెందిన ఎలకంటి రమణాచారి(40)కి భార్య రమ, కుమారుడు ఉన్నారు. అయితే, 2023 ఏప్రిల్ నెలలో భార్య, భర్తల మధ్య గొడవ తలెత్తగా ఆవేశంతో భార్య రమను రమణాచారి హత్య చేశాడు. దీంతో 10 నెలలు జైలు జీవితం అనుభవించి బెయిల్‌పై బయటకు వచ్చాడు. నాలుగు నెలల క్రితం జీవనోపాధి కోసం కాటారానికి వచ్చి స్థానిక మెగా కంపెనీలోని మెస్‌లో పనిలో చేరాడు. జైలు నుంచి వచ్చినప్పటి నుంచి తన భార్య మృతిని తలుచుకుంటూ బాధపడేవాడు. ఈ క్రమంలోనే ఆదివారం తెల్లవారు జామున తాను పని చేసే మెస్ సమీపంలోని రేకుల షెడ్‌లో పైకప్పుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు చేరుకొని మృతదేహాన్ని మహదేవపూర్ దవాఖానకు మృతుడి తండ్రి ఆగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అభినవ్ తెలిపారు.

మతిస్థిమితం లేని వ్యక్తి దాడిలో ఒకరి మృతి

చితకబాదిన స్థానికులు

తాడ్వాయి, సెప్టెంబర్ 15 : మతిస్థిమితం లేని వ్యక్తి అకస్మాత్తుగా దాడి చేయడంతో మండలంలోని దామరవాయికి చెందిన భిక్షపతి(50) మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో కొన్ని రోజులుగా మతిస్థిమితం లేని వ్యక్తి ఇంటింటికీ తిరుగుతూ అడుక్కుని తింటున్నాడు. అయితే, భిక్షపతి ఆదివారం మధ్యాహ్నం వ్యక్తిగత పనిమీద బైక్‌పై కాటాపురం వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో మతిస్థిమితం లేని వ్యక్తి రాయితో కొట్టడంతో కిందపడిపోయాడు. ఇంతలో మతిస్థిమితం లేని వ్యక్తి దగ్గరకు వచ్చి పక్కనే ఉన్న కర్రతో భిక్షపతి తలపై విచక్షణారహితంగా కొట్టడంతో తీవ్ర రక్తస్రావమై అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. గమనించిన స్థానికులు వచ్చి మతిస్థిమితం లేని వ్యక్తిని చితకబాదారు. అనంతరం తీవ్రంగా గాయపడిన భిక్షపతిని వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. మతిస్థిమితం లేని వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

కార్మికుల ఆందోళన 19కి వాయిదా

ములుగురూరల్, సెప్టెంబర్15 : తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని దవాఖానల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికుల వేతనాల విషయమై చేపట్టాల్సిన ఆందోళనను వరుస సెలవుల కారణంగా వాయిదా వేసినట్లు తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) అధ్యక్షుడు ఎండీ యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 18న మరోసారి సమ్మె నోటీసును అందించి, 19న పనులను పూర్తిగా నిలిపివేసి, హైదరాబాద్‌లోని టీవీవీపీ కార్యాలయం ఎదటు ధర్నా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని దవాఖానల్లో పనిచేస్తున్న వర్కర్లు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

విరాళాలు సేకరిస్తున్న తెలంగాణ నిరుద్యోగ కళాకారుల సంఘం నాయకులు

వరద బాధితులకు విరాళాల సేకరణ

కృష్ణ కాలనీ, సెప్టెంబర్ 15 : ఖమ్మం జిల్లా వరద బాధితులకు ఆర్థిక సాయం అందించేందుకు ఆదివారం తెలంగాణ నిరుద్యోగ కళాకారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భూపాలపల్లిలోని షాపుల్లో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డం రమేశ్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం వల్ల ఖమ్మంలో ఇండ్లు మొత్తం నీటిలో మునిగిపోయాయన్నారు. దీంతో ప్రజలకు ఆస్తి, ప్రాణ నష్టం జరిగిందని, రైతుల పంటలు సైతం వరదలో మునిగిపోయి రోడ్డున పడ్డారన్నారు. బాధితులకు తమ వంతు సహాయం అందించాలనే లక్ష్యంతో జిల్లాలోని నిరుద్యోగ కళాకారులమంతా ఏకమై విరాళాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. వచ్చిన విరాళాలను సీఎం సహాయనిధికి అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీకి గుర్తింపు లేదు'

ములుగు, సెప్టెంబర్15(నమస్తేతెలంగాణ) : ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఏఎస్పీసీ) గుర్తింపు లేని సంఘమని, వారంతా శనివారం మంత్రి సీతక్కను కలిసి అందించిన ఫిర్యాదులో ఎలాంటి వాస్తవాలు లేవని డీఈవో జీ పాణిని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ వాట్సప్ గ్రూప్‌లో డీపీఆర్వో ద్వారా పోస్టు చేయించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆరోపిస్తున్నట్లు బదిలీలు, పదోన్నతుల్లో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోలేదని పేర్కొన్నారు. ఓ ఉపాధ్యాయ సంఘం నాయకుడు చాప బాబు తన భార్య బదిలీ నిలిచిపోవడంతో వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలో భాగంగా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతోపాటు మంత్రికి ఫిర్యాదు చేశాడని డీఈవో పేర్కొన్నారు. యూఏఎస్పీసీ ఆధ్వర్యంలో వచ్చిన వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

బండం లక్ష్మారెడ్డి సేవలు చిరస్మరణీయం

మంథని బీఆర్ఎస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

లక్ష్మారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పుట్ట మధు, జక్కు రాకేశ్

మహదేవపూర్, సెప్టెంబర్ 15 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు బండం లక్ష్మారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. ఆదివారం మండల పరిధిలో ని బొమ్మాపూర్ గ్రామంలో లక్ష్మారెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని బాధిత కు టుంబాన్ని పరామర్శించారు. అనంతరం ల క్ష్మారెడ్డి చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. అనంతరం గ్రా మంలోని ప్రధాన రహదారిపై పుట్ట లింగమ్మ చారిటబు ల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్ష్మారెడ్డి విగ్రహాన్ని బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు జక్కు రాకేశ్, స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీకి చేసిన సేవలను కొనియాడా రు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షు డు లింగంపల్లి శ్రీనివాస్‌రావు, మాజీ సర్పంచ్‌లు పద్మా రవీందర్‌రెడ్డి, శ్రీపతిబాపు, మాజీ ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్, బీఆర్ఎస్ మంథ ని నియోజకవర్గ అధ్యక్షురాలు కేదారి గీతాబాయి, నాయకులు అన్కారీ ప్రకాశ్, యూత్ మండల అధ్యక్షుడు ఎండీ అలీం ఖాన్, టైన్ అధ్యక్షుడు రెవెల్లి రాజశేఖర్ పాల్గొన్నారు.

పేద కుటుంబానికి చెక్కు అందజేత

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 15 : భూపాలపల్లి 29వ వార్డు సుభాష్ కాలనీలో ఆదివారం సాయి గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సాయి గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు లట్ట రాజబాబు ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన బొక్క రమేశ్ కూతురు గంగ గౌరీ పేరుపై కమిటీ సభ్యులు పొదుపు చేసిన రూ.30 వేల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో పుల్ల మహేశ్, బీర్తి పృథ్వీరాజ్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, టౌన్ మహిళా అధ్యక్షురాలు కడారి మాలతి తదితరులు పాల్గొన్నారు.

'చేయూత' ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమాలు

బ్లీచింగ్ చల్లుతున్న ఫౌండేషన్ సభ్యులు

వెంకటాపురం(నూగూరు), సెప్టెంబర్15 : మండంలోని నూగూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ, పల్లె దవాఖాన ఆవరణలో ఆదివారం చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించారు. పరిసరాల్లో బ్లీచింగ్‌ను చల్లారు. కార్యక్రమంలో సాయి ప్రకాశ్, సర్వేశ్వర్‌రావు, శ్రీనివాస్, విజయ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

CHANGE OF NAME

★I, HALEEMUNNISA BEGUM (OLD NAME) R/o. H.NO.14-6-40/2, NIZAMPURA, MANDI BAZAR, WARANGAL, TELANGANA . CHANGED MY NAME AS SAJIDA HALEEMA (NEW NAME) W/o. MOHAMMED KHALIQUZZAMAN.
KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

- నేడు కాళేశ్వరానికి భారీగా తరలనున్న విఘ్నేశ్వరులు
- గోదావరిలో నిమజ్జనానికి ఏర్పాట్లు
- అధికారులు, సిబ్బందికి విధుల కేటాయింపు
- మద్యం షాపులు బంద్
- ఇసుక లారీల నిలిపివేత

జయశంకర్ భూపాలపల్లి, సెప్టెంబర్ 15(నమస్తే తెలంగాణ) : నవరాత్రులు పూజలందుకున్న గణనాథులు సోమవారం నిమజ్జనానికి బయలుదేరనున్నారు. భూపాలపల్లి, ములుగు జిల్లాలతోపాటు ఛత్తీస్‌గఢ్ నుంచి అధిక సంఖ్యలో భక్తులు గణనాథులను కాళేశ్వరం వద్ద గోదావరిలో నిమజ్జనం కోసం తీసుకొస్తారు. ఈ క్రమంలో కాళేశ్వరం గోదావరి వంతెనపై రద్దీ ఎక్కువయ్యే అవకాశాలున్నాయి. దీంతో భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ కరే నిమజ్జనంపై ప్రత్యేక దృష్టి సారించారు. నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు, సిబ్బందికి విధులు కేటాయించారు. గోదావరి వద్ద ప్రమాదవశాత్తు ఎవరైనా నదిలో పడితే రక్షించేందుకు గజ ఈతగాళ్లను, పరికరాలను సిద్ధం చేశారు. వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా సోమవారం మద్యం షాపులు, రెస్టారెంట్లను మూసివేయాలని, కాళేశ్వరం, కుదురుపల్లి, అన్నారం, మేడిగడ్డ తదితర క్వారీల నుంచి సోమ, మంగళవారాల్లో ఇసుక రవాణా నిలిపి వేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కాళేశ్వరంలో సుమారు రెండు వేల వినాయకుల నిమజ్జనం జరిగే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలుపుతున్నాయి. కాగా, భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు మానిటరింగ్ చేస్తున్నారు. జిల్లా ఫైర్ అధికారి, ఎక్సైజ్ సూపరింటెండెంట్, జిల్లా మత్స్యశాఖ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, టీఎస్ ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ, జిల్లా ఆర్‌అండ్‌బీ అధికారి, జిల్లా పీఆర్ ఇంజనీర్, డీపీవో, ఇరిగేషన్ మహాదేవ్‌పూర్ ఇంజినీర్లు, ఈఈలకు కలెక్టర్ విధులు కేటాయించారు. కాళేశ్వరంలో వినాయకుల నిమజ్జనానికి సంబంధించి 300 మంది పోలీసులకు విధులు కేటాయించినట్లు ఎస్పీ కిరణ్ కరే తెలిపారు. ఎలాంటి సంఘటనలు జరిగినా 100 నంబర్‌కు డయల్ చేయాలని కోరారు. కాగా నిమజ్జనానికి వెళ్లే గణనాథులకు ఉత్సవ కమిటీలు భూపాలపల్లిలో ఘనంగా స్వాగతం పలుకుతాయి. భూపాలపల్లిలోని అంబేద్కర్ సెంటర్, గణేశ్ చౌక్‌లలో రెండు చోట్ల పెద్ద వేదికలను ఏర్పాటు చేసి ప్రతి వినాయక దాతలను, మండప అధ్యక్షుడిని వేదికపైకి పిలిచి సన్మానించి, జ్ఞాపికలు ఇచ్చి సత్కరించి పంపించనున్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

ములుగు రూరల్ : మినీ ట్యాంకు బండ్‌లో చెత్తను తొలగిస్తున్న జీపీ సిబ్బంది

ప్రశాంత వాతావరణంలో జరగాలి

భూపాలపల్లి రూరల్ : గణేశ్ శోభాయాత్ర జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరగాలని ఎస్పీ కిరణ్ ఖరే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టామని, గణేశ్ శోభాయాత్ర, నిమజ్జనంలో ఉత్సవ కమిటీలు, పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. నిమజ్జనం చేసే చెరువులు, కుంటలు, నదుల వద్ద ప్రమాదాలు జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వినాయకుడిని ఊరేగించే వాహన డ్రైవర్లు జాగ్రత్తగా ఉండాలన్నారు. మద్యం తాగి నడిపితే చర్యలు తప్పని హెచ్చరించారు. ఊరేగింపులో డీజేలను వినియోగించవద్దని, ఇతర మతాల వ్యక్తులను రెచ్చగొట్టే పనులు, వ్యాఖ్యలు చేయవద్దని పేర్కొన్నారు.

పటాకులు, డీజేలకు అనుమతి లేదు

ములుగురూరల్ : గణేశ్ నిమజ్జన ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, శోభాయాత్ర